# ‘మల్నాడు జల వనరులు విషమయంగా మారుతున్నాయి’



**నివేదికను చూపుతున్న అనంత్ హెగ్డే**

బెంగళూరు (హెబ్బాళ), న్యూస్‌టుడే: మల్నాడు వ్యవసాయ భూములు, జల వనరులు విషయమంగా మారుతున్నట్లు పశ్చిమ కనుమల దళం మాజీ అధ్యక్షులు అనంత హగ్డే ఆశీసర ఆవేదన వ్యక్తంచేశారు. మల్నాడు భూములు బంజరు భూములుగా మారుతున్న తీరుపై తాను రూపొందించిన నివేదికను ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పశ్చిమ కనుమలు ఎన్నో విశిష్ట ప్రత్యేకతలు, జీవవైవిధ్యతను కల్గి ఉన్నాయి. ఈ భూములో ప్రస్తుతం పండిస్తున్న సొంఠి పంట క్రిమినాశక రసాయనాల వల్ల తీవ్ర నష్టంలో కొట్టుమిట్టాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సకలేశపుర, మూడిగెరె. తీర్థహళ్లి, సాగర, సొరబ ప్రాంతాల్లో కేరళ ప్రాంతీయులు పలు రసాయన ప్రయోగాల నిమిత్తం ఇక్కడ తాత్కాలిక నివాసాలను స్థాపించుకొని ఇక్కడి భూములను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. 25 ఏళ్ల క్రితం మల్నాడు ప్రాంతాలకు వలస వచ్చిన కేరళీయులు ఇక్కడ విపరీత రసాయనాలతో పండించే సొంఠి (అల్లం) పంట రాను రాను భూసారాన్ని కోల్పోయేలా చేశారన్నారు. అధిక ధరలు పలుకుతున్న అల్లం ప్రస్తుతం విషయమయమైన భూముల కారణంగా నాశనం అవుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి ఇక్కడ విక్రయించే రసాయనాల ప్రమాణాలను గుర్తించే ప్రక్రియను సక్రమంగా చేపట్టకపోవటంతో ఈ ప్రాంతంలో జల వనరులు సైతం విషతుల్యంగా మారినట్లు ఆయన ఆరోపించారు. చిక్కమగళూరు జిల్లా అటవీ ప్రాంతాల్లో పలు అధ్యయన సమితులు ఇక్కడ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పించాలన్నారు.